నిప్పులాంటి నిజాల ప్రతిబింబం

నిలువుటద్దం

హైదరాబాద్. | ఎడిటర్:- వై. రమ నాగరాజు | సంపుటి:-32 | సంచిక:-222 | మంగళవారం 06-10-2026

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు.. సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు - తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9059548848

ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

- అభివృద్ధి, సంక్షేమ పనులను గడువులోగా పూర్తి చేయాలి
- తాగునీటి సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి
- రూ.57.69 కోట్లతో 9 పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా ఆధునికీకరిస్తున్నాం
- 10 వేల మంది మహిళలకు ఉపాధి, స్వయం ఉపాధి కల్పించేలా నైపుణ్య శిక్షణ
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం



2లో

జమలాపురం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను హెచ్చరించారు. ఆదివారం ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో ప్రజలకు సేవలందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సరఫరాపై పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వానికి తావులేదన్నారు.

రూ.57.69 కోట్లతో 9 మోడల్ స్కూళ్లు

మధిర నియోజకవర్గంలో 9 పాఠశాలలను అన్ని సదుపాయాలతో మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు రూ.57.69 కోట్లు మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాఠశాలల ఆధునికీకరణ, మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేసి విద్యార్థులకు త్వరితగతిన

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

2 లో..

- తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది.
- (పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్)

రాష్ట్ర సాగునీటి పారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

అధ్యక్షతన జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

2 లో..

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

- కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు

2లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని,

రాహుల్ గాంధీ సంకల్పానికి కార్యరూపం ఇచ్చి బీసీ కుల గణనను సాకారం చేసిన నాయకుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

శంషాబాద్ లో ఆదివారం నిర్వహించిన టీపీసీసీ ఓబీసీ బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో రాష్ట్రానికి బీసీ నేత సీఎం కావడం ఖాయమని అన్నారు. బీసీ సీఎం అభ్యర్థికి రాహుల్, ఖర్గే, రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ వర్గానికో.. ఏ ఒక్కరికో.. లేదా ఒక ప్రాంతానికో సొంతం కాదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వారికి దక్కాలనేదే రాహుల్ నినాదమని వివరించారు. అన్ని కులాల మద్దతుతో తమ వాటా దక్కించుకుంటాం అవసరమైతే లాక్కుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ అని చెప్పుకునే మోదీ.. బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఇక రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని 100 సీట్లకు తగ్గకుండా సీట్లు వస్తాయని తెలిపారు. రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్రతో ఎవరు ఎంతో వారికి అంత అనేది నినాదంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 55 శాతానికి పైగా సర్పంచ్‌లను చేశామని.. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో 58 శాతం బీసీలకు సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. మంత్రివర్గంలో, ఎమ్మెల్సీల్లో, కార్పొరేషన్లలో బీసీల సంఖ్యను పెంచుతామని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రుల సహకారంతో కుల సర్వే నిర్వహించి డాక్యుమెంట్ ఇచ్చామని పేర్కొన్నారు. బీసీ వంచన చేస్తున్న మోదీ.. తెలంగాణ పిలుపు కేంద్రానికి కనువిప్పు కావాలని అన్నారు. మోదీ గద్దె దిగే టైం వచ్చిందని ఆరోపించారు. అలాగే రానున్న ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కావడం తథ్యమని.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కుల సర్వే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కులాలను పక్కనపెట్టి బీసీలు అందరూ - మిగతా 2 లో

మానాన్ని కూల్చేయాలనుకున్నా: పైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

- ఫైదుబాయ్ విమానాన్ని కూల్చేయాలన్నది తన ప్లానేనన్న కోపైలట్
- విచారణలో నేరాన్ని అంగీకరించిన హమామ్ అల్-హమామీ
- కెప్టెన్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి దాడి చేశానని వెల్లడి
- హమామ్ సోషల్ మీడియాలో వేలకొద్దీ ఉగ్రవాద పోస్టుల గుర్తింపు
- ఈ కుట్ర వెనుక ఉగ్రసంస్థల హస్తంపై ఇజ్రాయెల్, సౌదీ ఏజెన్సీల దర్యాప్తు

ఫ్లైదుబాయ్ విమానం హైజాక్ - మిగతా 2 లో

ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి

- ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా డ్రోన్ల దాడి
- సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ప్లాంట్ దాదాపు ధ్వంసం
- దాడిలో ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- దాదాపు రూ.400 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం - మిగతా 2 లో

సరిహద్దు చొరబాటుపై భగ్గుమన్న భారత్

- పాక్ దౌత్యవేత్తకు సమన్లు
- సరిహద్దు చొరబాట్లపై పాకిస్థాన్ దౌత్యవేత్తకు భారత్ సమన్లు
- పంజాబ్ సరిహద్దుల్లో ఇద్దరు చొరబాటుదారులను కాల్చిచంపిన బీఎస్ఎఫ్
- పాక్ ఆరోపణలను ఖండించిన భారత్.. నార్కోటిక్స్ ముఠాల పనేనని ఆరోపణ
- చనిపోయింది అమాయక పౌరులంటూ భారత దౌత్యవేత్తకు పాక్ నిరసన
- ఘటనపై దర్యాప్తు జరపాలని పరస్పరం డిమాండ్ చేసుకుంటున్న ఇరు దేశాలు

2లో

సరిహద్దుల గుండా అక్రమ చొరబాట్లను పాకిస్థాన్ ప్రోత్సహిస్తోందంటూ భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై గట్టి నిరసన తెలిపేందుకు, నిన్న ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ తాత్కాలిక దౌత్య అధికారికి సమన్లు జారీ చేసింది. పంజాబ్ సరిహద్దుల్లో జరిగిన ఘటనపై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 2వ తేదీన పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్ వద్ద అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఘటన చోటుచేసుకుంది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించారు. వెనక్కి వెళ్లిపోవాలని

రాష్ట్ర సాగునీటి పారుదల శాఖా మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి – ఈ సమావేశంలో ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాస (=ఒ=) పరిహారం, మరియు అటవీ శాఖ క్లియరెన్స్ వంటి కీలక సమస్యలపై సమగ్రంగా చర్చించాము. పెండింగ్ పనులను వేగవంతం చేసి, ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడం ద్వారా రైతులకు సత్వరమే సాగునీరు అందించాలని అధికారులను కోరాము. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

మొదటిపేజీ తరువాయి – కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు. "నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కరవుతో నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

మానాన్ని కూల్చేయాలనుకున్నా: ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

మొదటిపేజీ తరువాయి – యత్నం కేసులో నిందితుడైన కోపైలట్ హమామ్ అల్-హమామీ విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. ఉద్దేశపూర్వకంగానే విమానాన్ని కూల్చివేయాలని ప్రయత్నించానని అంగీకరించాడు. చావంటే తనకు ఏమాత్రం భయం లేదని దర్యాప్తు అధికారులతో స్పష్టం చేశాడు. ఇజ్రాయెల్‌కు వెళ్తున్న ఎఫ్ జెడ్ 1073 విమానంలో పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి, ఆ తర్వాత తన పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు హమామ్ ఒప్పుకున్నాడు. ప్రార్థన చేసుకుంటానని చెప్పి కెప్టెన్ దృష్టి మరల్చి, విమానంలోని గొడ్డలితో (ఎత్తుంష్ర ఖఇవ) దాడికి యత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటనపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా దర్యాప్తు బృందాలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. హమామ్ యూఏఈలో జన్మించాడు. అతడి తండ్రి ఒమన్‌కు, తల్లి సిరియాకు చెందినవారు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతను ఒమన్, సిరియా, మొరాకోలలో నివసించాడు. సిరియాలో ఎక్కువ కాలం నివసించినందున, అక్కడి సుదీర్ఘ అంతర్యుద్ధం సమయంలో అతను ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై (రాడికలైజ్) ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అతని సోషల్ మీడియా ఖాతాల్లో వేలకొద్దీ ఉగ్రవాద సంబంధిత పోస్టులు, సందేశాలను అధికారులు గుర్తించారు. అయితే, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న విషయాన్ని మాత్రం అతను ఇంకా వెల్లడించలేదు. కేసులో విచారణ కొనసాగుతోంది.

ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి

మొదటిపేజీ తరువాయి – దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్‌లోని భారతీయ ఫార్మా కంపెనీపై భీకర దాడి జరిగింది. రష్యా ప్రయోగించిన డ్రోన్లు సుమీ నగరంలోని 'కుసుమ్ గ్రూప్'కు చెందిన ఫార్మా ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో ప్లాంట్‌లోని ప్రధాన నిర్మాణం దాదాపు పూర్తిగా ధ్వంసమైంది. డ్రోన్లు దాడి చేసిన ప్రాంతం నుంచి భారీగా పొగ కమ్ముకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ దాడి వల్ల సుమారు రూ.400 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విశేషమేమిటంటే.. రెండేళ్లకు పైగా యుద్ధం జరుగుతున్నప్పటికీ, ఈ ప్లాంట్ నిరంతరాయంగా ఉత్పత్తిని కొనసాగిస్తూనే ఉంది. తాజా దాడితో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. భారతీయుడైన రాజీవ్ గుప్తా నేతృత్వంలో కుసుమ్ గ్రూప్ నడుస్తోంది. ఈ సంస్థ 1994లో భారతీయ ఔషధాలను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసే డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమై, ఆ తర్వాత సొంత బ్రాండ్లను మార్కెటింగ్ చేసింది. 2009లో సుమీ నగరంలో తయారీ ప్లాంట్‌ను స్థాపించింది. ఈ గ్రూప్ ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ వంటి 9కి పైగా దేశాలకు 50 రకాల జనరిక్ ఔషధాలను విక్రయిస్తోంది. గత కొంతకాలంగా రష్యా.. చవకైన, వేగవంతమైన షాహెద్ డ్రోన్లతో ఉక్రెయిన్‌పై నిరంతరం దాడులు చేస్తోంది. ఈ డ్రోన్లను అడ్డుకోవడం ఉక్రెయిన్ వాయు రక్షణ వ్యవస్థలకు సవాలుగా మారింది. ఇదే సమయంలో, ఉక్రెయిన్ కూడా దేశీయంగా తయారుచేసిన 'ఎఫ్‌పీ-7' బాలిస్టిక్ క్షిపణిని ఈ వారంలో తొలిసారిగా ప్రయోగించినట్లు ప్రకటించింది. దీని పరిధి సుమారు 250 కిలోమీటర్లు కావడం గమనార్హం.

సరిహద్దు చొరబాటుపై భగ్గుమన్న భారత్

మొదటిపేజీ తరువాయి – సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. పైగా సరిహద్దు కంచె వైపు దూసుకెళ్తుండటంతో వారిని భద్రతకు ముప్పుగా భావించిన బీఎస్ఎఫ్ బలగాలు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ ఘటనపై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి, దురుద్దేశంతో కూడినవని భారత్ కొట్టిపారేసింది. పాకిస్థాన్ నుంచి పనిచేస్తున్న సాయుధ నార్కోటిక్స్ సిండికేట్ల కార్యకలాపాల్లో భాగంగానే ఈ చొరబాట్లు జరుగుతున్నాయని ఆరోపించింది. ఇలాంటి కార్యకలాపాలపై, అలాగే దీని వెనుక పాకిస్థాన్ సరిహద్దు దళాల ప్రమేయం ఉందన్న ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఇస్లామాబాద్‌ను భారత్ డిమాండ్ చేసింది. సరిదిద్దుబాటు చర్యలు తీసుకోవాలని, అంతర్జాతీయ సరిహద్దు పవిత్రతను గౌరవించాలని హితవు పలికింది. మరోవైపు, ఈ ఘటనపై పాకిస్థాన్ కూడా తీవ్రంగానే స్పందించింది. ఇస్లామాబాద్‌లోని భారత అగ్రశ్రేణి దౌత్యవేత్తను పిలిపించి నిరసన తెలియజేసింది. బీఎస్ఎఫ్ కాల్పుల్లో మరణించిన ఇద్దరూ నిరాయుధులైన అమాయక పౌరులని ఆరోపించింది. ఈ ఘటనపై తక్షణమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. ఈ విధంగా ఒకే ఘటనపై ఇరు దేశాలు భిన్న వాదనలు వినిపిస్తూ, దౌత్యపరమైన నిరసనలు తెలుపుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

రాహుల్ గాంధీ సంకల్పానికి కార్యరూపం ఇచ్చి బీసీ కుల గణనను సాకారం చేసిన నాయకుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి – ఏకం కావాలని వివరించారు. తాము న్యాయమైన కోరికనే కోరుతున్నామని.. మన వాటా మనకు వచ్చే వరకు పోరాడాలని ఈ మేరకు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అటు ఇదే విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతుందో తెలుసుకోవడం కేవలం లెక్కల కోసం కాదు వారి హక్కులు, వాటా, అవకాశాలు, అభివృద్ధికి సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఇది పునాదని అన్నారు. బీసీల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని.. కుల గణన జరగాలి.. బీసీలకు న్యాయం జరగాలి.. జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు దక్కాలని తెలిపారు. సామాజిక న్యాయం సాధించే వరకు తమ గొంతు బలంగా వినిపిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి – అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

బ్రిడ్జి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణ పనుల్లో ఆలస్యం జరగకుండా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పనులు ఆలస్యమైతే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని, నిర్ణీత గడువులోగా రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు.

10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ

మెప్మా ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని 10 వేల మంది మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్య శిక్షణ అందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి వాటిలో శిక్షణ అందించడం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలన్నారు.

అభివృద్ధి పనులకు విద్యుత్ స్తంభాలు అడ్డంకి కాకూడదు

రహదారుల విస్తరణతో పాటు ఇతర అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లోపించి అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.

భూ రీ-సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలి

భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రజల నుంచి ఫిర్యాదులకు తావులేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. రీ-సర్వే అనంతరం భూ రికార్డుల నమోదును కూడా అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ లక్ష్యాలను అధికారులు గడువులోగా పూర్తి చేయడంతో పాటు ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు టీ. మధుసూదన్, వీ. మోహన్ రావు, సీఈ గౌతం రెడ్డి, ఎస్ఈ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ సునీత ఎలిజబెత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి – ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం. రాహుల్ గాంధీ గారి ఆశీస్సులతో, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం. ాదీజలు, ాజలు, ాలు, మైనార్టీలకు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ తెలియజేశారు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దిశగా భారత్ కీలక అడుగు

తమకు నాలుగు ప్రతిపాదనలు అందాయని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రి సిబిహా తెలిపారు. భారత్, అమెరికా, టర్కీ, ఈజిప్ట్ నుంచి వచ్చిన ప్రతిపాదనల్లో.. భారత్ ప్రతిపాదన అత్యంత సమగ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

భారత్ ప్రతిపాదనలో ఏముంది?

భారత్ ప్రతిపాదన వివరాలను పూర్తిగా బయటపెట్టలేదు. అయితే ఉక్రెయిన్ ప్రకారం.. ఇంధన రంగంతో పాటు నల్ల సముద్రంలో కాల్పుల విరమణకు సంబంధించిన అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంధన కేంద్రాలు, ఓడరేవులపై దాడులు నిలిపివేయడం కూడా కీలక అంశంగా ఉంది. నల్ల సముద్రంలో నౌకాయానం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సజావుగా సాగేందుకు ఇది ఉపయోగపడే అవకాశం ఉంది.

నాలుగు ప్రతిపాదనలు

రష్యా-ఉక్రెయిన్ కాల్పుల విరమణ కోసం ప్రస్తుతం నాలుగు దౌత్య ప్రతిపాదనలు చర్చల్లో ఉన్నాయి. టర్కీ, ఈజిప్ట్ కలిసి నల్ల సముద్రంలో ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు వీలు కల్పించే సంధిని ప్రతిపాదించాయి. అమెరికా ఇంధన మౌలిక వసతులపై దాడులు నిలిపివేయడంపై దృష్టి పెట్టింది. భారత్ ప్రతిపాదన మాత్రం ఇంధన రంగం, నల్ల సముద్రం అంశాలను కలిపి చూస్తోంది.

ఉక్రెయిన్ ఏం చెబుతోంది?

కాల్పుల విరమణలో ఇంధన రంగం, నల్ల సముద్రం రెండూ కలిసే ఉండాలని ఉక్రెయిన్ కోరుతోంది. ఓడరేవులు సహా అన్ని ఇంధన మౌలిక వసతులపై దాడులు పూర్తిగా

ఆగాలని సిబిహా స్పష్టం చేశారు. అదే సమయంలో యుద్ధ ప్రాంతం వెంట షరతులు లేని కాల్పుల విరమణను కూడా పరిశీలించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని తెలిపారు.

మోదీపై పుతిన్ ప్రశంసలు

ఈ పరిణామాల మధ్య రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ప్రధాని నరేంద్ర మోదీ శాంతి ప్రయత్నాలను ప్రశంసించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశాన్ని మోదీ పదేపదే ప్రస్తావిస్తున్నారని ఇటీవల ఓ కార్యక్రమంలో చెప్పారు. ఇరువైపులా ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం మోదీకి మంచి ఆలోచనలు ఉన్నాయని పేర్కొన్నారు. శాంతియుతంగా, త్వరగా సమస్య పరిష్కారం కావాలని మోదీ కోరుతున్నారని పుతిన్ అన్నారు.

ముందున్న సవాలు ఏంటి?

భారత్ ప్రతిపాదనకు ఉక్రెయిన్ సానుకూలంగా స్పందించినా.. కాల్పుల విరమణ అమలుకు రష్యా అంగీకారం కూడా కీలకం. ప్రస్తుతం నాలుగు ప్రతిపాదనలపై చర్చలు కొనసాగుతున్నాయి. వాటిలో ఏది ఆచరణలోకి వస్తుందన్నది రాబోయే దౌత్య చర్చలపై ఆధారపడి ఉంటుంది.

మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

మొదటిపేజీ తరువాయి – ఈ వ్యవహారంపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీ సూచించింది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నేతృత్వంలోని ఈ కమిటీ, ప్రధాని వీడియో తొలగింపును ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని వీడియోను తొలగించడం తీవ్రమైన విషయంగా పేర్కొంది. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఫేస్‌బుక్‌కు ప్రస్తుతం ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించినట్టు సమాచారం. అలా జరిగితే సోషల్ మీడియా సంస్థ అధికారులపై నేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. జులై 23న ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సెల్ఫీ వీడియోను పోస్టు చేశారు. తర్వాత అదే వీడియోను ఫేస్‌బుక్‌లో కూడా షేర్ చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకుంటామని దాంట్లో హామీ ఇచ్చారు. అయితే ఫేస్‌బుక్‌లో ఆ వీడియో కొద్దిసేపు కనిపించకుండా పోవడంతో వివాదం చెలరేగింది. విమర్శలు రావడంతో మెటా వెంటనే ఆ పోస్టును పునరుద్ధరించింది. ఇటీవల పార్లమెంటరీ కమిటీ ఎదుట హాజరైన మెటా ప్రతినిధులు, ఇది సాంకేతిక లోపం వల్ల జరిగిందని క్షమాపణ చెప్పారు. అయితే ఐటీ శాఖ ఆ వివరణను పూర్తిగా అంగీకరించలేదు. నిజంగా సాంకేతిక లోపమే అయితే అలాంటి సమస్యలు మళ్లీ రాకుండా మెటా తన వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన అసభ్యకర కంటెంట్ ప్రకటనల రూపంలో కనిపిస్తున్న వ్యవహారంపైనా మెటాపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నోటీసు ఇచ్చింది. ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ మరోసారి హెచ్చరిక జారీ చేసింది. గూగుల్, యూట్యూబ్, ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ సహా అన్ని సోషల్ మీడియా వేదికలు చిన్నారులపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను కట్టడి చేసే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిటీ స్పష్టం చేసింది. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడులకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో రూపొందించిన ఐదు "క్యూ-శివ" క్వాంటం కంప్యూటర్లను సీఎం ఆవిష్కరించారు. క్యూబిట్ ఫోర్స్ సంస్థ, చండీఘడ్ యూనివర్సిటీ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్యూ-శివ కంప్యూటర్లు మినీ టెస్టింగ్ క్వాంటం ల్యాబ్‌లుగా పనిచేస్తాయి. వీటితో పాటు 4 కెల్విన్ ప్రాసెసర్ 'సృష్టి'ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యూబిట్ సంస్థ సీఈఓ వెంకటసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఈ కంప్యూటర్ల తయారీకి అవసరమైన కొన్ని కీలక కాంపోనెంట్లు ప్రపంచంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే లభిస్తాయని, అలాంటివి మన మచిలీపట్నంలో దొరకడం విశేషమని తెలిపారు. తమ ప్రయత్నానికి సీఎం చంద్రబాబు అందించిన సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యూబిట్ ప్రతినిధుల కృషిని అభినందించిన ముఖ్యమంత్రి, వారితో కలిసి సెల్ఫీ దిగి ఉత్సాహపరిచారు.

అమరావతి డిక్లరేషన్.. డీప్‌టెక్‌కు ఊతం

ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం, పాన్ ఐఐటీ అలుమ్ని ప్రతినిధులు సంతకాలు చేసిన 'అమరావతి డిక్లరేషన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని ప్రకారం, అమరావతిలో ఏపీ ప్రభుత్వం-పాన్ ఐఐటీ అలుమ్ని ఇండియా ఆధ్వర్యంలో ఒక శాశ్వత కౌన్సిల్ ఏర్పాటు కానుంది. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్ల పాన్ ఐఐటీ అమరావతి వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కౌన్సిల్ ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, స్టార్టప్‌లను సమన్వయం చేస్తారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 10 ఇండస్ట్రీ చైర్స్ ఏర్పాటు చేయడం, 100 మంది గ్లోబల్ ఐఐటీ మెంటర్లతో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడం, 23 ఐఐటీల నుంచి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ వంటివి ఈ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు. క్వాంటమ్-ఏఐ, సెమీకండక్టర్లు, స్పేస్-డిఫెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, 2030 నాటికి కనీసం 50 స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు.

క్వాంటం వ్యాలీగా అమరావతి: సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు. ఇప్పుడిక సిలికాన్ వ్యాలీ గురించి కాదు, అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం చర్చించుకుంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు కొందరు '420' అంటూ హేళన చేశారని, కానీ దాని ద్వారానే విద్యుత్, రహదారుల వంటి రంగాల్లో సంస్కరణలు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగడాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జాతి నిర్మాణంలో భాగమైన ఐఐటీయన్లు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఐబీఎం-టీసీఎస్, ఎల్ అండ్ టీ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అమరావతి నుంచే ప్రారంభమవుతాయని చంద్రబాబు ప్రకటించారు. భవిష్యత్తులో కేవలం వినియోగించుకోవడమే కాకుండా, క్వాంటం కంప్యూటర్లను తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి ఆంధ్రప్రదేశ్ చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బస్తీ మధ్య బర్రెల పెంపకం... ప్రజలకు పేడ కష్టాలు!

ఇళ్ల మధ్యే పేడ కుప్పలు.. దోమలు, ఈగలతో చిన్నారుల ఆరోగ్యంపై ఆందోళన......

రోడ్డుపైనే బర్రెల కట్టివేతతో రాకపోకలకు ఇబ్బందులు.. తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు......

కూకట్పల్లి నిలువుటద్దం ప్రతినిధి అక్టోబర్ 5: కూకట్‌పల్లి విలేజ్‌లోని శ్రీ సీతారామచంద్ర దేవస్థానం (రామాలయం) వెనుక ఉన్న బస్తీలో బర్రెల పెంపకం స్థానికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. జనావాసాల మధ్య బర్రెలను కట్టివేయడంతో పేడ, ఇతర వ్యర్థాలు పేరుకుపోతున్నాయని, దీంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

ఇళ్ల మధ్యే పశువుల పెంపకం

బస్తీలోని ఇంటి నంబర్ 5-2-54 వద్ద బర్రెలను కట్టివేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. బర్రెల పేడ, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో పరిసరాల్లో దుర్వాసనతో పాటు ఈగలు, దోమల బెడద పెరిగిందని వారు పేర్కొంటున్నారు. జనావాసాల మధ్య పశువుల పెంపకం కొనసాగుతుండటంతో పరిశుభ్రత సమస్య మరింత తీవ్రమవుతోందని బస్తీవాసులు అంటున్నారు.

రోడ్డుపైనే బర్రెలు.. రాకపోకలకు ఆటంకం

బర్రెలను ఇళ్ల వద్ద మాత్రమే కాకుండా రహదారిపైనే కట్టివేస్తుండటంతో స్థానికుల రాకపోకలకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని బస్తీవాసులు చెబుతున్నారు. పశువులు రోడ్డుపైకి రావడం, వాటి వ్యర్థాలు రహదారిపై పడటంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు నిత్యం వినియోగించే రహదారిని స్వేచ్ఛగా వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పలుమార్లు విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆరోపణ

బస్తీలో నివసించే ప్రజలు జనావాసాల మధ్య బర్రెలను ఉంచవద్దని సంబంధిత వ్యక్తులను పలుమార్లు కోరినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు చెబుతున్నారు. పశువుల పేడ, వ్యర్థాల కారణంగా పరిసరాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దోమల సంఖ్య పెరుగుతోందని వారు పేర్కొన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై కూడా స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

అధికారులకు ఫిర్యాదు

ఈ సమస్యపై బస్తీవాసి నోముల అనిల్ గౌడ్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుకు 510266186709 నంబర్ కేటాయించినట్లు పేర్కొన్నారు. సమస్యను సంబంధిత జీహెచ్ఎంసీ వెటర్నరీ అధికారి డా. దీపాంకర్ పాల్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.

బర్రెలను తొలగించి పారిశుధ్యం కాపాడాలని డిమాండ్

జనావాసాల మధ్య బర్రెల పెంపకంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. రహదారిపై కట్టివేసిన పశువులను తొలగించడం, పేరుకుపోయిన పేడ, వ్యర్థాలను శుభ్రం చేయించడం, పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని బస్తీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన రాకపోకలు"కు ప్రాధాన్యతనిస్తూ అధికారులు సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రంగారెడ్డి జిల్లా డి.ఎం.హెచ్.ఓ స్వర్ణకుమారి

నిలువుటద్దం అక్టోబర్ 5 రంగారెడ్డి ప్రతినిధి: మానవసేవయే మాధవసేవ అనే పరమార్థాన్ని పక్కనపెట్టి లంచం అనే అవినీతిలో ఇరుక్కుపోయి నిరుపేదలకు గ్లూకోస్ ఎక్కించే వైదిలే లంచాలకు ఆశపడి లక్షల్లో వసూలు చేస్తున్న వైనం బట్టబయలైంది. ఈ సమస్య గుర్తించిన ఏసీబీ రంగంలోకి దిగి చాకచక్యంతో పట్టుకున్నారు. ఈ పరిస్థితి చూస్తుంటే రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి లంచం తీసుకుంటున్నది. వీళ్లకు తోడుగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల సూపరిండెంట్లు. వైద్యులు. వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఎంత లంచం తీసుకుంటున్నారు యావత్ ప్రజానీకానికి అర్థమైందని భావిస్తున్నారు. వీళ్లు ఆస్పత్రులకే సక్రమంగా రాకలేక ఇంట్లోనే ఉండి కాలయాపన చేస్తూ వేతనాలు తీసుకుంటున్నట్లు కూడా తెలిసింది. ఇలాంటివారు రంగారెడ్డి జిల్లాలో కోకొల్లలు. కొండాపూర్ ఆస్పత్రిలో పనిచేసే ఎంతోమంది మహిళా వైద్యులు కూడా ప్రైవేట్ ఆస్పత్రులను నడుపుతున్నట్లు విశ్వాసం ఏ సమాచారం. సర్వసభ్య సమాజం తలవంచుకునేలా ఒక మహిళ డాక్టర్ ప్రజలకు సేవ చేయాల్సిన చేతులే లంచాలకు చేయి చాచింది. రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి స్వర్ణ కుమారి లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. లంచం డిమాండ్ చేసినట్లు అందిన ఫిర్యాదుపై ఏసిబి అధికారులు రంగశీలోకి దిగారు. హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురిని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడడం తీవ్ర చర్చనీ అంశంగా మారిందని జిల్లా ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. మరిన్ని వివరాలు అధికారులు సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి రూ. లక్ష లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఎల్బీనగర్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి లైసెన్స్ లేదంటూ మూసివేసిన ఓ ఫిజియోథెరపీ సెంటర్‌ను తిరిగి తెరవడానికి ఆమె రూ. 2 లక్షలు లంచం డిమాండ్ చేయగా, తొలి రూ. లక్ష తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రులపై నిఘా పెట్టాలని పర్యవేక్షణ లోపం కారణంగా ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

ఓబీసీల హక్కుల కోసం శంషాబాద్ గడ్డపై సింహగర్జన!

వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఓబీసీ మహాసభ......

జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో భారీగా తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు

సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ భేరి రామచందర్ యాదవ్ కృతజ్ఞతలు......

హైదరాబాద్, అక్టోబర్ 5 (నిలువుటద్దం): ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం, జనాభా ప్రాతిపదికన సమాన వాటా కోసం శంషాబాద్ గడ్డపై బీసీల సింహగర్జన మోగింది. సామాజిక సమతుల్యతను, బహుజనుల హక్కులను పరిరక్షించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం గొల్లపల్లిలో నిర్వహించిన 'ఓబీసీ సింహగర్జన' మహాసభ ఘనంగా విజయవంతమైంది. పీసీసీ ఓబీసీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాసభకు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి ఓబీసీ సింహగర్జన సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఓబీసీల హక్కుల సాధన కోసం, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో తగిన ప్రాతినిధ్యం, రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. "జిస్కీ జిత్నీ సంఖ్యా -- ఉత్నీ హిస్సేదారీ" అనే నినాదాన్ని సాకారం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం దక్కే వరకు బీసీల పోరాటం కొనసాగుతుందని అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, ఓబీసీ సోదరులు, యువత, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. ఓబీసీల హక్కుల కోసం ఐక్యతను చాటుతూ శంషాబాద్‌లో నిర్వహించిన సింహగర్జన సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ భేరి రామచందర్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి ఖాయం: మహేష్ కుమార్ గౌడ్ సభలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు. బీసీలంతా ఏకమై తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. "పోరాడితే పోయేది బానిస సంకెళ్లు మాత్రమే" అని పేర్కొంటూ, ఓబీసీల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా, ఐకమత్యంతో పోరాడాలని అన్నారు. సభలో ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ డా. అనిల్ జైహింద్ యాదవ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐపీసీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్, ఏఐసీసీ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర, జిల్లా

స్థాయి నాయకులు పాల్గొన్నారు. అలాగే మేదరి సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుంటూ నవీన్, అందెల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని ఓబీసీ హక్కుల కోసం తమ సంఘీభావాన్ని తెలిపారు. శంషాబాద్ గడ్డపై మారుమోగిన ఓబీసీ సింహగర్జన.. బీసీల ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని భేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు.

బ్యాడ్మింటన్‌లో తేజశ్రీ మెరుపులు.. మూడు పతకాలతో సత్తా చాటిన మహిళా కానిస్టేబుల్!

తెలంగాణ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో అద్వితీయ ప్రతిభ.. ఘనంగా సన్మానించిన జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ ఎన్. సురేష్......

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 5 (నిలువుటద్దం ప్రతినిధి): పోలీస్ విధులతో పాటు క్రీడా రంగంలోనూ ప్రతిభను చాటుతూ తెలంగాణ పోలీస్ శాఖకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ కుమారి తేజశ్రీ. 2026లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్లో బ్యాడ్మింటన్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఏకంగా మూడు పతకాలను సాధించారు. తేజశ్రీ తన అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో గోల్డ్ మెడల్, డబుల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో వరుసగా మూడు పతకాలు సాధించడం ద్వారా తన ప్రతిభను చాటుకున్నారు. పోలీస్ విధుల్లో బాధ్యతాయుతంగా సేవలందిస్తూనే క్రీడలపై ఆసక్తిని కొనసాగిస్తూ రాష్ట్ర స్థాయి వేదికపై అద్భుత ప్రదర్శన ఇవ్వడం పట్ల పోలీస్ సిబ్బంది, సహచరులు అభినందనలు వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో తేజశ్రీ సాధించిన విజయాలు ఇతర పోలీస్ సిబ్బందికి, ముఖ్యంగా మహిళా సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం.. తేజశ్రీకి ఘన సన్మానం

తెలంగాణ స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ తేజశ్రీని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సురేష్ ఘనంగా సన్మానించారు. ఆమె సాధించిన విజయాలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించడంతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడం అభినందనీయమని ఇన్‌స్పెక్టర్ ఎన్. సురేష్ పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడం ద్వారా వారి ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని, తేజశ్రీ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాధ్యతల్లో పోలీస్.. బ్యాడ్మింటన్ కోర్టులో ఛాంపియన్.. అనే విధంగా తేజశ్రీ తన ప్రతిభను చాటుకోవడం పట్ల జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మూడు పతకాలతో సత్తా చాటిన తేజశ్రీకి అభినందనలు వెల్లువెత్తాయి

డ్రైనేజీ నీటితో ఎన్.టి.ఆర్ నగర్ ప్రజలకు నరకయాతన!

చాలీస్ మకాన్ రోడ్డులో పొంగిపొర్లుతున్న మురుగునీరు

కాలనీలో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.......

ఎయిర్ టెక్ యంత్రంతో డ్రైనేజీ లైన్ల శుభ్రత -- తాత్కాలిక ఉపశమనం

త్వరలో నూతన డ్రైనేజీ వ్యవస్థ మంజూరు చేయించి శాశ్వత పరిష్కారం: దొడ్ల వెంకటేష్ గౌడ్.....

ఎల్లమ్మబండ, అక్టోబర్ 5 (నిలువుటద్దం ప్రతినిధి): అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ చాలీస్ మకాన్ రోడ్డులో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ లైన్లు సరిగా పనిచేయకపోవడంతో మురుగునీరు పొంగిపొర్లి రోడ్లపైకి ప్రవహిస్తుండటంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. రహదారులపై మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న విషయాన్ని కాలనీవాసులు అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుపై స్పందించిన వెంకటేష్ గౌడ్ కాలనీలో పాదయాత్ర నిర్వహించి, చాలీస్ మకాన్ రోడ్డుతో పాటు సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి డ్రైనేజీ సమస్య తీవ్రత, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి. చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యగా ఎయిర్ టెక్ యంత్రం ద్వారా డ్రైనేజీ లైన్లను శుభ్రం చేయించి, మురుగునీటి ప్రవాహానికి ఏర్పడిన అడ్డంకులను తొలగించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దీంతో ప్రస్తుతం డ్రైనేజీ నీరు పొంగిపొర్లే సమస్యను తాత్కాలికంగా నివారించినట్లు తెలిపారు. అయితే కేవలం తాత్కాలిక చర్యలతో సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించదని, కాలనీ ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించేందుకు నూతన డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. త్వరలోనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టి, చాలీస్ మకాన్ రోడ్డులోని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు, పరిశుభ్రమైన పరిసరాలు అందించడమే లక్ష్యంగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టడంపై కాలనీవాసులు వెంకటేష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. భాస్కర్, బిక్షపతి, మధులత, యాస్మిన్, మల్లేష్, శివతో పాటు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా బలోపేతమే లక్ష్యం.. ప్రజాసేవే పరమావధి

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా కోడిచెర్ల వినోద్ కుమార్ నియామకం....

హైదరాబాద్, అక్టోబర్ 5 (నిలువుటద్దం ప్రతినిధి): మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా కోడిచెర్ల వినోద్ కుమార్ నియమితులైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ వడ్డేపల్లి రాజేశ్వరరావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన కోడిచెర్ల వినోద్ కుమార్‌ను వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఓబీసీ మోర్చాలో అధికార ప్రతినిధిగా పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఓబీసీ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బీజేపీ బలోపేతానికి, ఓబీసీ మోర్చా విస్తరణకు కృషి చేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆకాంక్షించారు. పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ, క్రమశిక్షణతో ముందుకు సాగితే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోడిచెర్ల వినోద్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ మోర్చా ద్వారా బీసీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ కార్యకర్తలు, నాయకులతో సమన్వయంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొని కోడిచెర్ల వినోద్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో వినోద్ కుమార్ విజయవంతంగా రాణించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

లండన్ రిటర్న్ షేక్ సమీర్ బాషాతో యాస్మీన్.అజ్మేరీల వివాహం

నిలువుటద్దం అక్టోబర్ 5 హైదరాబాద్ ప్రతినిధి: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల ఆనంద కన్వెన్షన్‌లో షేక్ సమీర్ బాషా, యాస్మీన్ అజ్మేరీల ఘన వలీమా వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరుడు, షేక్ సమీర్ బాషా, లండన్ నుండి ఫైనాన్స్. ఇన్వెస్ట్‌మెంట్స్‌లో ఎం.ఎస్.సి. పట్టా పొందారు. నూతన వధూవరులను ఆశీర్వదించడానికి శుభకాంక్షలు తెలిపేవారు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖ పౌరులు హాజరయ్యారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డీజీపీ సి.వి. ఆనంద్ విశిష్ట అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. హాజరైన ఇతర ప్రముఖులలో మహ్మద్ జహంగీర్ (మున్నా) అడ్వకేట్. నేషనల్ డైరెక్టర్ వీఐపీ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్, మహమ్మద్ సమీ కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, అహ్మద్, సయ్యద్ ఇక్బాల్, టిఎన్ టిజె ఎస్‌హెచ్‌ఆర్‌సి. ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆదిల్. పలువురు మంత్రులు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ జంటకు తమ శుభాకాంక్షలు తెలియజేయడానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమ వైభవాన్ని ప్రతిబింబిస్తూ, వేదికను సుందరంగా అలంకరించారు. ఇంతటి ఉన్నత స్థాయి అతిథులకు ఈ వేడుక ప్రాముఖ్యతను మరింత చాటింది. వధూవరుల కుటుంబాలు, హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్

కూకట్‌పల్లి నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి. సలీం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి టీపీసీసీ వైస్-ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ భవ్య, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మున్నీర్ అహ్మద్ ఒ నాగార్జున, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ బొమ్మక్క అజయ్, స్టేట్ సెక్రటరీ రమ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి యువతే ప్రధాన బలమని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. యువత ప్రజా సమస్యలపై ముందుండి పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ యువతను పెద్ద సంఖ్యలో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బండి రమేష్ గారు సూచించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ కార్యకలాపాల బలోపేతం, యువతను కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, రాబోయే కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న డ్రైనేజీకి పరిష్కారం ఎప్పుడో..?

ఎన్.టి.ఆర్ నగర్ చాలీస్ మకాన్ రోడ్డులో సమస్యపై మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలన......

శేరిలింగంపల్లి, అక్టోబర్ 5 (నిలువుటద్దం ప్రతినిధి): అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ చాలీస్ మకాన్ రోడ్డులో డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ రోడ్లపై ప్రవహించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన వెంకటేష్ గౌడ్ కాలనీలో పాదయాత్ర నిర్వహించి, సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చేందుకు గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి, అలాగే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరినట్లు చెప్పారు. ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు ఎయిర్‌టెక్ యంత్రం సహాయంతో డ్రైనేజీ లైన్లను శుభ్రం చేయించి, ప్రస్తుతం డ్రైనేజీ నీరు పొంగిపొర్లే సమస్యను తాత్కాలికంగా నివారించినట్లు వెంకటేష్ గౌడ్ తెలిపారు. అయితే ఇది శాశ్వత పరిష్కారం కాదని, కాలనీవాసులకు పూర్తిస్థాయి ఉపశమనం కల్పించేందుకు నూతన డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎ. భాస్కర్, బిక్షపతి, మధులత, యాస్మిన్, మల్లేష్, శివతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రభుత్వ స్థలాలు కేటాయించండి

- ఇస్నాపూర్ నూతన పోలీస్ స్టేషన్‌కు 2 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి..
- కొల్లూరులో స్థానిక అవసరాలకే మిగులు భూమి వినియోగించాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం

పటాన్ చెరు, నిలువుటద్దం ప్రతినిధి; పటాన్ చెరు నియోజకవర్గంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం సంగారెడ్డిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే సమావేశమై నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

విద్యుత్ సబ్‌స్టేషన్లకు స్థలాల కేటాయింపు..

నియోజకవర్గంలోని ఘనాపూర్, ఈదుల నాగులపల్లి, కర్దనూరు చౌరస్తా, వెలిమల తండా ప్రాంతాల్లో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. స్థలాలు అందుబాటులోకి వస్తే విద్యుత్ శాఖ తరఫున పరిపాలనా అనుమతుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఇస్నాపూర్ పోలీస్ స్టేషన్‌కు 2 ఎకరాలు

ఇస్నాపూర్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరైన నేపథ్యంలో శాశ్వత భవన నిర్మాణానికి సర్వే నంబర్ 496లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతంలో స్థలం కేటాయించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కొల్లూరు భూములు స్థానిక అవసరాలకే

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం కేటాయించిన భూమిని స్థానిక ప్రజల అవసరాలకు వినియోగించాలని ఎమ్మెల్యే కోరారు. సర్వే నంబర్ 203లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన 145 ఎకరాల్లో సుమారు 25 ఎకరాల భూమి నిరుపయోగంగా ఉన్నట్లు పేర్కొంటూ, ఆ భూమిని ఇతర అవసరాలకు కేటాయించే బదులు స్థానిక ప్రజల అవసరాలకు ఉపయోగించాలని కోరారు.

అర్హులైన జర్నలిస్టులకు స్థలాలు కేటాయించాలి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టుల సమస్యలను కూడా ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన జర్నలిస్టులకు స్థలాల కేటాయింపుపై కూడా సానుకూలంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: కలెక్టర్

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రస్తావించిన అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సానుకూలంగా స్పందించారని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు.

రైతులకు త్వరలో హెచ్‌ఎండీఏ ప్లాట్లు

- ఆరుట్ల, ఇంద్రకరణ్, ఫసల్‌వాది, కంది లే అవుట్లపై కలెక్టర్ సమీక్ష
- పెండింగ్ పనులు వేగవంతం చేయాలని జగ్గారెడ్డి, నిర్మల సూచన

సంగారెడ్డి నిలువుటద్దం ప్రతినిధి, అక్టోబర్ 5: సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన హెచ్‌ఎండీఏ ల్యాండ్ పూలింగ్ లే అవుట్లలో పెండింగ్ పనులను వేగవంతం చేసి రైతులకు ప్లాట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్‌ఎండీఏ, రెవెన్యూ శాఖల అధికారులతో లే అవుట్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఆరుట్ల, ఇంద్రకరణ్, ఫసల్‌వాది, కంది ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ కింద భూములు తీసుకుని రైతులకు సర్టిఫికెట్లు అందించినప్పటికీ, ప్లాట్ల పొజిషన్ ఇంకా ఇవ్వలేదని జగ్గారెడ్డి, నిర్మల సమావేశంలో ప్రస్తావించారు. లే అవుట్ల పనుల్లో జాప్యానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆరుట్లలో 106 ఎకరాలు: ఆరుట్లలో 106 ఎకరాల 14 గుంటల్లో లే అవుట్ ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. అయితే లబ్ధిదారుల జాబితా అందాల్సి ఉందని పేర్కొన్నారు. ఫసల్‌వాదిలో 60 శాతం భూసేకరణ: ఫసల్‌వాదిలో ఇప్పటివరకు సుమారు 60 శాతం భూసేకరణ పూర్తయిందని అధికారులు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో రైతుల అభ్యంతరాలు ఉన్నట్లు తెలిపారు. కందిలో 46 ఎకరాలు: కందిలో 50 ఎకరాలకు లే అవుట్ ప్రతిపాదించగా, ప్రస్తుతం 46 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. లబ్ధిదారుల జాబితా రావాల్సి ఉందని పేర్కొన్నారు. అక్టోబర్ 10లోగా కంది లే అవుట్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

నవంబర్ చివరికల్లా ప్లాట్ల కేటాయింపు: కంది, ఫసల్‌వాది, ఆరుట్ల లే అవుట్లలో నవంబర్ చివరికల్లా ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఏళ్లుగా ప్లాట్ల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఇక జాప్యం లేకుండా కేటాయింపులు చేపట్టాలని జగ్గారెడ్డి కోరారు. రైతుల సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్మల సూచించారు. నవంబర్ చివరికల్లా భూములు కోల్పోయిన రైతులందరికీ ప్లాట్లు కేటాయించేలా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. హెచ్‌ఎండీఏ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

సంగారెడ్డి, అక్టోబర్ 5, నిలువుటద్దం ప్రతినిధి: ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

బోరు మోటర్ వైర్లు చోరీ.. ముగ్గురు అరెస్ట్

వర్గల్, అక్టోబర్ 5,నిలువుటద్దం న్యూస్: వ్యవసాయ పొలాల్లో బోరు మోటర్లకు సంబంధించిన వైర్లను చోరీ చేస్తున్న ముగ్గురు నిందితులను బేగంపేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ రేణుక తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్‌కు చెందిన మాదారం సంజీవ్, బాణాపురం సుధాకర్, బుడిగె నర్సిములు అక్టోబర్ 3, 4 తేదీల్లో బోర్రగూడెం గ్రామ పరిధిలో బోరు మోటర్ వైర్లను చోరీ చేసినట్లు తెలిపారు. తిరిగి అదే గ్రామంలో చోరీ చేసేందుకు వెళ్తున్న సమయంలో మజీద్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులను గమనించిన ముగ్గురు పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

బొల్లారం విద్యారంగంలో విప్లవాత్మక అడుగు

- రూ.21.65 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ స్కూల్, ఆదర్శ పాఠశాల అదనపు తరగతి గదులు..
- త్వరలో అందుబాటులోకి కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ విద్యాసంస్థలు..
- ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆధునిక వసతులతో విద్యాబోధన..
- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం ప్రారంభం..

పటాన్చెరు /బొల్లారం నిలువుటద్దం ప్రతినిధి: బొల్లారం డివిజన్ పరిధిలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పునకు తొలి అడుగు పడిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి విద్యార్థికి అన్ని ఆధునిక వసతులతో కూడిన కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. క్యూర్ అర్బన్ రీజియన్ స్కూల్స్‌లో భాగంగా బొల్లారం డివిజన్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో రూ.19.10 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన పాఠశాల భవన నిర్మాణ పనులకు సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ పాఠశాలలో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధనతో పాటు విద్యార్థులకు అవసరమైన ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అనంతరం రూ.90 లక్షల క్యూర్ అర్బన్ రీజియన్ స్కూల్స్ నిధులతో ఆదర్శ బాలికల పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు. అలాగే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రూ.1.65 కోట్లతో నిర్మించిన ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్య, ఆధునిక వసతులు పొందేలా చర్యలు తీసుకుంటున్నాం. బొల్లారం ప్రాంతంలో నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బల్దియా పరిధిలో 365 కోట్ల రూపాయల నిధులతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు, అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, శైలజ పుదరింకము,మన్నె సతీశ్,౨+జుఔ×ణజ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ రాజు, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ సేవా సమితి నూతన అసోసియేషన్‌కు మాద్రి పృథ్వీరాజ్ అభినందనలు

పటాన్‌చెరు: నిలువుటద్దం ప్రతినిధి: పటాన్‌చెరు నియోజకవర్గ క్రిస్టియన్ సేవా సమితి నూతన అసోసియేషన్ ప్రారంభోత్సవం సందర్భంగా పటాన్‌చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు మాద్రి పృథ్వీరాజ్ హాజరై నూతన అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గూడెం మధు, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్, నరేష్, జీవన్, ఆర్తి, క్రిస్టియన్ సేవా సమితి సభ్యులు, ఎంఆర్‌పీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా నెలవంక బాధ్యతలు స్వీకరణ

అల్లాదుర్గం. నిలువుటద్దం : అల్లాదుర్గం మండల నూతన వ్యవసాయ అధికారినిగా నెలవంక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు విధులు నిర్వహించిన రాజేష్ ,స్థాన చలనం లో భాగంగా మహబూబ్నగర్ బదిలీ కాగా నూతన వ్యవసాయ అధికారిగా సంగారెడ్డి కలెక్టరేట్లో విధులు నిర్వహించిన నెలవంక మండల వ్యవసాయ అధికారిగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ సందర్భంగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల రైతులకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మంచి సేవలు అందించేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

ఓబీసీ మోర్చా కంది మండల అధ్యక్షుడిగా బి.కృష్ణ యాదవ్

కంది, అక్టోబర్ 5, నిలువుటద్దం: సంగారెడ్డి జిల్లా కంది మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా బీజేపీ సీనియర్ నాయకుడు, ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన బి.కృష్ణ యాదవ్ నియమితులయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పనిచేసిన ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండలంలో ఓబీసీ మోర్చాను బలోపేతం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని కృష్ణ యాదవ్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

టీజిఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారం ముమ్మరం శేరిలింగంపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నిలువుటద్దం అక్టోబర్ 5 శేరిలింగంపల్లి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీజిఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు ఈనెల అక్టోబర్ 9వ తేదీన శుక్రవారం జరగనున్నాయి. శేరిలింగంపల్లిలోని హెచ్‌సియు బస్ డిపోతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్టీసీ డిపోలలో ఒకే రోజున రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ పోలింగ్ నిర్వహిస్తారు. దాదాపు ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతున్నాయని ఆర్టీసీ కార్మికులు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 17న విడుదల చేయనున్నారు. యూనియన్‌కే బొంతు. రామ్మోహన్ దాదాపు 8 ఏళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలకు అక్టోబర్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించగా ఇప్పటికే పలు కార్మిక సంఘాలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమశీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్. శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ తులసిరామ్ సునీత



Press Note No. 149 | Date: 05.10.2026

TOWN PLANNING SUPERVISOR O/o THE GHMC, GOLKONDA ZONE, CIRCLE-33, MEHDIPATNAM, HYDERABAD IS IN ACB NET

On 05-10-2026, the Accused Officer, Smt. Tulasiram Sunitha, Town Planning Supervisor, O/o The GHMC, Golkonda Zone, Circle No. 33, Mehdipatnam, Hyderabad, was caught red-handed by the ACB officials of City Range-I when she demanded bribe amount of Rs. 8 lakhs and accepted the part payment of Rs. 4 lakhs from the complainant for doing an official favour, i.e. to ignore the Speaking Orders issued by the Deputy Commissioner, GHMC, to allow the complainant to proceed with the building construction, not to cause any further harassment to the complainant, and to extend cooperation in future.

The tainted bribe amount of Rs. 4,00,000/- was recovered from the possession of the Accused Officer (AO). In addition to the bribe amount, an amount of Rs. 2,50,000/- in unaccounted cash was also found in the possession of the AO and the same was recovered and seized. Thus, the AO performed her duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO is being produced before the Hon'ble I Addl. Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Ant-Corruption Bureau,
Telangana, Hyderabad.

నిలువుటద్దం ప్రతినిధి శేరిలింగంపల్లి: జీహెచ్ఎంసీ గోల్కొండ జోన్, సర్కిల్-33, మెహదీపట్నం టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ఏసీబీ వలలో ఈ నెల 5తేదిన జీహెచ్ఎంసీ గోల్కొండ జోన్, సర్కిల్ నం.33, మెహదీపట్నంలోని టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ తులసీరామ్ సునీత లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ సిటీ రేంజ్-1 అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఫిర్యాదుదారుడి భవన నిర్మాణానికి సంబంధించి డిప్యూటీ కమిషనర్, జీహెచ్ఎంసీ జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్లను పట్టించుకోకుండా, భవన నిర్మాణాన్ని కొనసాగించేందుకు అనుమతించడం,ఫిర్యాదుదారుడికి మరింత ఇబ్బంది కలిగించకుండా ఉండటం, భవిష్యత్తులో సహకరించడం వంటి అధికారిక అనుకూలతలకు గాను రూ.8 లక్షల లంచాన్ని డిమాండ్ చేశారు.అందులో భాగంగా ఫిర్యాదుదారుడి నుంచి రూ.4 లక్షల లంచాన్ని స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన రూ.4 లక్షల నగదును నిందితురాలి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఆమె వద్ద లెక్కల్లో చూపని రూ.2.50 లక్షల నగదు కూడా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా నిందితురాలు అనుచిత ప్రయోజనం పొందేందుకు తన విధులను అక్రమంగా, నిజాయితీకి విరుద్ధంగా నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.నిందితురాలిని న్యాయ రిమాండ్ నిమిత్తం నాంపల్లి ఎస్పీఈ. ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను వెల్లడించలేదు. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ -- 1064 ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే ప్రజలు 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి చట్టపరమైన చర్యల కోసం ఏసీబీని సంప్రదించాలని కోరారు. ఏసీబీ తెలంగాణను వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్ తెలంగాణ ఏసీబీ , ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఏతెలంగాణా సీబీ ద్వారా కూడా సంప్రదించవచ్చు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడుతోంది. బాధితుడు.ఫిర్యాదుదారుడి పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ తెలిపింది. పీఆర్ఓ,అవినీతి నిరోధక శాఖ తెలంగాణ, హైదరాబాద్.

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

సంగారెడ్డి, అక్టోబర్ 5, నిలువుటద్దం ప్రతినిధి: ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

బోరు మోటర్ వైర్లు చోరీ.. ముగ్గురు అరెస్ట్

వర్గల్, అక్టోబర్ 5,నిలువుటద్దం న్యూస్: వ్యవసాయ పొలాల్లో బోరు మోటర్లకు సంబంధించిన వైర్లను చోరీ చేస్తున్న ముగ్గురు నిందితులను బేగంపేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ రేణుక తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్‌కు చెందిన మాదారం సంజీవ్, బాణాపురం సుధాకర్, బుడిగె నర్సిములు అక్టోబర్ 3, 4 తేదీల్లో బోర్రగూడెం గ్రామ పరిధిలో బోరు మోటర్ వైర్లను చోరీ చేసినట్లు తెలిపారు. తిరిగి అదే గ్రామంలో చోరీ చేసేందుకు వెళ్తున్న సమయంలో మజీద్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులను గమనించిన ముగ్గురు పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

Printed, Published and owned by Y. Ramadevi on behalf of NAGAPUBLICATIONS and printed of Koushik Printers, Vidya Nagar, Hyderabad
Published.... 3/5, MIG Flats, KPHB, Hyderabad 500072, Editor Y. Nagaraju, Ph. No. 9059548848 RNI:APTEL/2001/14027